క్లుప్తంగా

శ్రీకాకుళం తహసీల్దార్‌కు ఎంపీ పరామర్శ



వెంకటరావును పరామర్శిస్తున్న ఎంపీ చంద్రశేఖర్

లావేరు: శ్రీకాకుళం తహసీల్దార్ నిడిగంట్ల వెంకటరావు తల్లి దుర్గమ్మ, భార్య పద్మజ ఈ నెల 11వ తేదీన అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆదివారం లావేరు గ్రామానికి వచ్చి తహసీల్దార్ వెంకటరావు, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఎంపీ వెంట లావేరు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎస్.త్రినాథ్, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

గర్వించదగ్గ వ్యక్తి వీరేశలింగం పంతులు



లావేరు: వీరేశలింగం పంతులు చిత్రపటానికి పూలమాల వేస్తున్న శ్రీనివాసరావు

లావేరు: తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి కందుకూరి వీరేశలింగం పంతులు అని మురపాక శాఖాగ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాస రావు అన్నారు. గ్రంథాలయాలంలో వీరేశలింగం పంతులు జయంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరేశలింగం పంతులు జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు పి.షణ్ముఖరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా కందుకూరి జయంతి



కందుకూరి పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక పీఎస్ఎం హైస్కూల్‌లో సాహితీ చైతన్య కిరణాలు ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి, సాహితీవేత్త, జనోద్ధారకుడు, సంఘ సంస్కర్త కందుకూరి అన్నారు. కార్యక్రమంలో జన సాహితీ ప్రతినిధులు కె.భానుమూర్తి, మోహన రావు, ఎస్.శంకరరావు, కె.భుజంగరావు, లక్ష్మీనారాయణ, ఎం.కృష్ణయ్య, ఎంఈవో కృష్ణారావు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరి



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ వెంకటరమణ

శ్రీకాకుళం క్రైమ్: వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ పి.వెంకటరమణ అన్నారు. ఈ మేరకు నగరంలోని పొట్టి శ్రీరాములు కూడలి సమీపంలో ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు ఆదివారం అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ మంచిది కాదన్నారు. లైసెన్సులు లేకుండా ఎవరైనా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మండలాలకు చేరిన పరీక్ష పేపర్లు

నరసన్నపేట: పాఠశాలల్లో ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల నిర్వహణకు విద్యా శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రశ్న పత్రాలు మండల కేంద్రాలకు చేరాయి. ఈ నెల 20 నుంచి 29వ తేదీ వరకూ పరీక్షలు ఉంటాయి. ఎఫ్ఏ-2 పరీక్షలు నిర్వహిస్తారు. మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 9,600 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ ఏడాది ఓఎంఆర్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా 1, 2 తరగతులకు 20న తెలుగు, 24న ఇంగ్లిషు, 25న గణితం, మూడు నుంచి ఐదో తరగతులకు 20న తెలుగు, 24న ఇంగ్లిషు, 25న గణితం, 26న పరిసరాల విజ్ఞానం ఉంటాయి. 6 నుంచి 9 తరగతులకు 20న తెలుగు, 24న హిందీ, 25న ఇంగ్లిషు, 26న గణితం, 27న జనరల్ సైన్స్, 28న సోషల్ స్టడీస్, 29న కంపోజిట్ కోర్సులు పేపర్-1 పరీక్షలు జరుగుతాయి. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని ఎంఈవో శాంతారావు తెలిపారు.

జగనన్నా.. నీ రుణం తీర్చుకోలేం

భవిష్యత్తుకు భరోసా ఇచ్చిన జగనన్నా నీ రుణం తీర్చుకోలేమని జనం అంటున్నారు. సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న మీకు అండగా ఉంటామని ధైర్యాన్ని ఇస్తున్నారు. 'జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో భాగంగా మండుటెండలో కూడా వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజా సర్వే చేపడుతున్నారు. వీరికి లబ్ధిదారులు ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతున్నారు. చేకూరిన లబ్ధిని ఆనందంతో తెలియజేస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే గెలుపించుకుంటామని చెబుతున్నారు. ఇంటి యజమానుల అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను గోడలపై.. సెల్‌ఫోన్లపై సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు అతికిస్తున్నారు. ఆదివారం పలు గ్రామాల్లో కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది.



లావేరు: అప్పాపురంలో సంక్షేమాన్ని తెలియజేస్తున్న సర్పంచ్ నాగరత్నం, నాయకులు కన్వీనర్లు



ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు



లావేరు: లోపెంటలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న సచివాలయ కన్వీనర్లు, నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్:ఎస్ఎం పురంలో కరపత్రాలు అందజేస్తున్న పార్టీ శ్రేణులు



జి.సిగడాం: నిద్దాంలో ఇంటి యాజమానికి అభివృద్ధిని వివరిస్తున్న నాయకురాలు మీసాల సాధ్వీమని



జి.సిగడాం: బాతువలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



గార: జగనన్నే మా నమ్మకం నిర్వహిస్తున్న నాయకులు



శ్రీకాకుళం రూరల్: విశాఖ-బీ కాలనీలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ



రామునాయుడును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: మహంతిపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త గొర్లె రామునాయుడుపై గుర్తు తెలియని వ్యక్తులు ఇటీవల దాడి చేసి గాయపర్చారు. దీంతో శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌ను ఆదివారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు మహంతి పెదరామినాయుడు, గొర్లె అప్పలనర్సునాయుడు, మహంతి చినరామినాయుడు, రెడ్డి అప్పలనాయుడు, మింది జనార్దన్, కెల్ల రమణ, మంత్రి శ్రీను, గొర్లె రామసత్యం, మహంతి జోగినాయుడు, సత్యనారాయణ ఉన్నారు. ఈ సంఘటనపై ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జె.ఆర్.పురం ఎస్సై జి.రాజేష్ తెలిపారు.

నవధాన్యాల సాగుతో భూమికి మేలు



ముషినివలసలో నవధాన్యాల సాగుపై అవగహన కల్పిస్తున్న దృశ్యం

జి.సిగడాం: నవధాన్యాల సాగుతో భూమికి మేలు జరుగుతోందని సేంద్రియ ఎరువుల ట్రైనింగ్ మాస్టార్ శివ అన్నారు. మినుములు, పెసలు, ఉలవలు, జొన్న, తోటకూర, కట్టిజనుము, కంది, ఊదలు, రాగుల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రసాయనిక ఎరువులు వినియోగంతో భూమి సారాన్ని కోల్పోతుందన్నారు. ముషినివలస, సర్వేశ్వరపురం గ్రామాల్లో నవధాన్యాల సాగుపై రైతులకు ఆదివారం అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో డి.ఆర్.వలస సెక్టార్ ట్రైనర్ రమణమ్మ, రాజేష్, రాజేశ్వరమ్మ, సంతోషికుమారి పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక పాలన తగదు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పి.తేజేశ్వర రావు అన్నారు. చిలకపాలెంలో కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ రంగానికి కట్టబెట్టే ప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నందోడు, గోపాలుడు, బుచ్చిరాజు పాల్గొన్నారు.

ఘనంగా సువర్చలా హనుమాన్ కల్యాణం



సువర్చలా హనుమాన్ కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



కల్యాణంలో పాల్గొన్న జెడ్పీ సీఈవో దంపతులు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక బ్యాంకర్స్ కాలనీలోని సత్యసాయి సేవాసమితి బృందావనంలో సనాతన భాగవతం భక్త సమాజం వారిచే సువర్చలా హనుమాన్ కల్యాణ వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా గోపూజ నిర్వహించారు. పూజల్లో జెడ్పీ సీఈవో ఆర్.వెంకటరామన్ దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

లాఫింగ్ క్లబ్‌లో హౌసీ పోటీలు

శ్రీకాకుళం కల్చరల్:

నగరంలోని పాత శ్రీకాకుళంలో ఉన్న చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఆదివారం హౌసీ పోటీలు జరిగాయి. 22 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు ఎల్.నందికేశ్వరరావు, బీఎంఎస్ పట్నాయిక్, నిక్కు హరిసత్యనారాయణ, ఎల్.దీప్తి తదితరులు పాల్గొన్నారు.



హౌసీ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

సీపీఎస్ రద్దు చేయాలి



మాట్లాడుతున్న జనార్దనరావు

జి.సిగడాం: సీపీఎస్‌ను రద్దు చేసి ఉద్యోగులకు పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని ఏపీసీపీఎస్ఈఏ మండలశాఖ అధ్యక్షుడు మొయ్యి జనార్దనరావు కోరారు. మండలం కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘ నాయకులు ఉత్తరావల్లి భాగ్యలక్ష్మి, స్రవంతి, శ్రీనివాస్ పట్నాయక్, రమణమ్మ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం'



పుస్తక పఠనంలో విద్యార్థులు

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు, యువత గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎచ్చెర్ల గ్రంథాలయాధికారి జి.నీలమ్మ అన్నారు. గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి కథల పుస్తకాలు చదవాలని సూచించారు. వార్తాపత్రికలు, కథల పుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్ అందుబాటులో ఉంచామన్నారు.

గొలివివానిపేటలో పొలంబడి



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేయాలని మాస్టర్ ట్రైనర్ లక్ష్మున్నాయుడు అన్నారు. జరజాం పంచాయతీ గొలివివానిపేట గ్రామంలో ఆదివారం పొలంబడి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్ ప్రణాళికలో భాగంగా మెలుజాతి, ప్రాంతానికి అనువైన విత్తనాల ఎంపిక, తెగుళ్ల నివారణపై అవగాహన కలిగి ఉండాలని రైతులకు సూచించారు. ప్రకృతి సేద్యంలో మెరుగైన పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి సాధించడంతోపాటు యాజమాన్యపు ఖర్చులు తగ్గుతాయన్నారు. లీడ్ ఫార్మర్లు రామకృష్ణ, అప్పన్న పాల్గొన్నారు.

వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఎల్.ఎన్.పేట: ఎండల తీవ్రత పెరుగుతున్నందున వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని శ్రీకాకుళం మాస్ మీడియా అధికారి పైడి రమణ, స్థానిక వైద్యురాలు డాక్టర్ ఎస్.సునీత అన్నారు. లక్ష్మీనర్సుపేట ప్రభుత్వ ఆస్పత్రి వద్ద వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు తీసుకునే జాగ్రత్తలపై ఆదివారం అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. మజ్జిగ, గ్లూకోజ్ నీళ్లు, కొబ్బరి బొండాలు, నిమ్మకాయ నీళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు నీటిలో కలిపి తాగాలన్నారు. ఉదయం పది గంటల తరువాత సాయంత్రం నాలుగు గంటలకు ముందు ఎండలో తిరగ వద్దన్నారు. ఉపాధి హామీ పథకం పనులు చేసే వేతనదారులు, రైతు కూలీలు ఎండ సమయంలో విశ్రాంతి తీసుకోవాలన్నారు. ఆరోగ్య సూపర్‌వైజర్లు, పద్మ, బెండి జనార్దనరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

- జిల్లా అగ్నిమాపక సహాయాధికారి వరప్రసాద్



గ్యాస్ సిలిండర్ల ప్రమాదంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం క్రైమ్: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా అగ్నిమాపక సహాయాధికారి వరప్రసాద్ అన్నారు. నగరంలోని వీఎస్ఆర్ ఇన్నర్స్, ధైర్యలక్ష్మి టవర్స్‌లో రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖల ఆధ్వర్యంలో మూడోరోజు అగ్నిమాపక వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ప్రజలకు ఆదివారం అవగాహన కల్పించారు. ఆపద కాలంలో, అత్యవసర పరిస్థితుల్లో, ప్రమాదాలు సంభవించినప్పుడు ఏవిధంగా ప్రతిస్పందించాలనే విషయాన్ని డెమోతో సూచించారు. అపార్ట్‌మెంట్లలో అధికంగా గ్యాస్, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ప్రమాదాలు సంభవించినప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా గృహిణులు నాణ్యమైన ప్రమాణాలతో తయారు చేసిన గ్యాస్ పైపులనే వాడాలని సూచించారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.



రణస్థలం: అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

రణస్థలం: గృహ సముదాయాల్లో ఉండే ప్రజలు అగ్నిప్రమాదాలు సంభవిస్తే అత్యవసరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని రణస్థలం అగ్నిమాపక కేంద్రం అధికారి పైలా అశోక్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం జె.ఆర్.పురం పంచాయతీ లక్ష్మీనగర్ కాలనీలో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంట్లో గ్యాస్ సిలిండర్ వద్ద మంటలు చెలరేగితే ఎలా ఆర్పాలో ప్రత్యక్షంగా చేసి చూపించారు. ప్రమాద సమయంలో సమయస్ఫూర్తిగా వ్యవరించాలే తప్పా తొందరపాటు ప్రయత్నాలు చేయరాదని సూచించారు. ఎలక్ట్రికల్ పరికరాలు మండేటప్పుడు విద్యుత్ సరఫరాను నిలిపివేసిన తరువాతే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అగ్నిమాపక పరికరాల వినియోగంపై కూడా ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు.

ఉపనిషన్మందిరంలో ప్రవచనాలు



పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక ఉపనిషన్మందిరంలో విజయనగరానికి చెందిన రాళ్లపల్లి రామసుబ్బారావు ఆధ్యాత్మిక ప్రవచనాలను ఆదివారం వివరించారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు బోధించిన కర్మ, జ్ఞాన, భక్తి, వైరాగ్యములు రామాయణంలో శ్రీరాముడు ఆచరించి మనకు చూపించారన్నారు. దీనిని ఒక సిద్ధాంతంగా అభివర్ణించారు. అంతకుముందు రాళ్లపల్లి రచించిన 'భగద్గీతా సారము-శ్రీమద్రాయణ అనుసంధానం పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు, పి.పతంజలి శాస్త్రి, ఎం.మోహనరావు, బి.కోమల రావు, భాస్కరభట్ల శ్రీరామశర్మ, వి.కామేశ్వరరావు, నరసింహమూర్తి, పీవీఎస్ సాయి ప్రసాద్, దుర్గారావు, కరుణ కుమార్, విజయ్‌కుమార్, నిర్మల, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

స్నేహితురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



సాయాన్ని అందజేస్తున్న దృశ్యం

రణస్థలం: దేవరాపల్లి గ్రామానికి చెందిన సూర్యకాంతం అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఈమెకు ఒకటి, మూడో తరగతి చదువుతున్న ఆడ పిల్లలు హారణి, ధరణి ఉన్నారు. భర్త పిల్లల్ని విడిచి దూరంగా ఉంటున్నారు. కుటుంబ సభ్యుల దగ్గర పిల్లలు ఉంటున్నారని సమాచారం తెలుసుకున్న 2002 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులు పది వేల రూపాయలు సేకరించారు. ఈ మొత్తాన్ని ఆదివారం దేవరాపల్లి సూర్యకాంతం కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బూర్లె లక్ష్మణరావు, జగన్నాథం, కెల్ల రామకృష్ణ, ఈశ్వరరావు, పున్నాన అరుణ, ఝాన్సీ ఉన్నారు.

అన్ని రంగాలపై అవగాహన అవసరం



ప్రొఫెసర్ పాండురంగ విఠల్‌ను సత్కరిస్తున్న కళాశాల ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిలదొక్కుకోవాలంటే అన్ని రంగాలపై అవగాహన అవసరమని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ అసోసియేట్ ప్రొఫెసర్ పాండురంగ విఠల్ అన్నారు. నగరంలోని కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ఇంటర్నల్ ఫెస్ట్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం కంప్యూటర్ సైన్స్ అతివేగంగా అభివృద్ధి చెందుతున్న రంగమన్నారు. ప్రతిరోజూ కొత్త పురోగతులు, ఆవిష్కరణలు, ఆరోగ్య సంరక్షణ, ఫైనాన్స్, వినోదాల వరకు దాదాపు ప్రతి పరిశ్రమకూ కంప్యూటర్ సైన్స్ వెన్నెముక వంటిదని పేర్కొన్నారు. విద్యార్థులంతా మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లో ఉండాలని సూచించారు. డైరెక్టర్ బీఎస్ చక్రవర్తి మాట్లాడుతూ మన జీవితాలపై కంప్యూటర్ ప్రభావం సానుకూల రీతిలో ఉందని, ఈరోజు సాంకేతిక పరిజ్ఞానం అత్యంత వేగంగా అభివృద్ధి చెందడానికి గల కారణం కంప్యూటరేనని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శివశంకర్, కంప్యూటర్ విభాగాధిపతి ఎల్.ప్రసాద్, ఇ.రామ్‌కుమార్, ఎస్.హరి మానస, ఎస్.శ్రీనివాస రావు, కె.వేణు, ఎస్.పవన్‌కుమార్ పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

కంచిలి: రక్తదానంతో ప్రాణదానం చేయవచ్చని జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పీఆర్‌వోపీ చైతన్యకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సోంపేట ఆర్ఎస్ రెస్ట్‌హౌస్‌లో రైల్వే కర్మచారి ట్రాక్ మెయిన్ ట్రైనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరం ఆదివారం నిర్వహించారు. దీనిలో భాగంగా 25 మంది రక్తదానం యువకులు చేశారు. కార్యక్రమంలో ఆర్‌కేటీఏ ప్రెసిడెంట్ వి.రవి, ఈస్ట్‌కోస్ట్ జోనల్ ప్రెసిడెంట్ బి.రవికుమార్, ప్రధాన కార్యదర్శి తపన్‌కుమార్ బారిక్, సోంపేట కార్యదర్శి టి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.